# స్వేచ్ఛ

-వంగర పరమేశ్వరరావు

దేశ రాజకీయాల్లో అకస్మాత్తుగా అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. జాతి, కుల, మతాలకు అతీతంగా దేశం రెండు వర్గాలుగా విడిపోయింది. పురుషు లందరూ ఒకవైపు, స్త్రీలందరూ మరోవైపుగా చీలిపోయారు.

దేశ పార్లమెంటుకు జరిగిన తాజా ఎన్నికల్లో అన్ని పార్టీల నుంచి అత్యధిక సంఖ్యలో స్త్రీలు పార్లమెంటుకు ఎన్నుకోబడ్డారు. దాంతో కాబోయే ప్రధాని కూడా మహిళా అభ్యర్థే అవుతుందని ఊహాగానాలు ఊపందు కున్నాయి.

ముఖ్యంగా స్త్రీల సమస్యలను పరిష్కరించడంలో ప్రముఖ పాత్ర వహిస్తారనే విషయం అందరి నోళ్లలో నానసాగింది.

సభ్యులందరూ కలిసి దేశ ప్రధానిని ఎన్నుకునే రోజు దగ్గర పడడంతో రాజధానిలో వాతావరణం ఉత్కంఠ భరితంగా ఉంది.

దేశంలోని మగవాళ్ళంతా దిగాలు పడిపోయారు. ప్రధాని ఎవరన్న సంగతి తెలుసుకోవడానికి ప్రజ లందరూ టీవీల ముందు కూర్చొని టెన్షన్‌తో చూస్తున్నారు.

కొన్ని గంటలు గడిచిన తర్వాత వెలువడిన వార్త దేశంలోని మగవాళ్ళనందరినీ నిరాశకు గురిచేసింది. ఆ వార్త శూలంలా వాళ్ళ గుండెల్లో దిగబడింది. ఆ వార్త విన్న దేశ స్త్రీల కళ్ళల్లో ఆనంద కాంతులు మెరిశాయి.

❖ ❖ ❖

ఆఫీసుల్లో టీవీలు చూసిన పురుషులు నిర్ఘాంతబోయారు.

"దేశ రెండవ మహిళా ప్రధానిగా కుమారి సువర్ణా చాచూన్ రేపు ప్రమాణ స్వీకారం చేస్తారు" అన్న వార్త విన్న వరదరాజులు స్పృహతప్పి క్రింద పడిపోయాడు. ఆఫీసులోని కొలీగ్స్ వరదరాజుల్ని సోఫాలో పడుకోబెట్టారు.

కళ్ళు తిరిగి పడిపోయిన వరదరాజుల్ని ముఖం మీద నీళ్ళు చల్లి స్పృహలోకి తెచ్చారు కొలీగ్స్!

ఆఫీసు అటెండర్ రంగడు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు.

"సార్! మీరే అలాగైతే ఎలా! వరదరాజుల సార్! మాకు ధైర్యం చెప్పాల్సిన మీరే నేలకొరిగితే... మా గతేంగానూ...!" అంటూ ఓదార్పుగా అన్నాడు రంగడు.

కొద్దిసేపట్లో మామూలు స్థితికి వచ్చాడు వరదరాజులు. "డియర్! ఫ్రెండ్స్! అందరూ విన్నారుగా వార్త! ఇక మనమంతా బిచ్చమెత్తాల్సిన ఖర్మ పట్టింది. మరి కొద్ది రోజుల్లో మన మెడలకు ఉచ్చులు బిగుసుకోబోతున్నాయి. కాబట్టి ఈ నాల్రోజులూ ఎంజాయ్ చేద్దాం!" అందర్నీ కూడగట్టుకొని సాయంత్రం బార్‌కు వెళ్ళాడు.

బార్‌లోకి వెళ్ళి ఫుల్‌గా లోడైపోయారు.

"మిస్టర్! వరదరాజా! ఐ డోంట్ కేర్! నా పెళ్ళాన్ని నేను హడలుగొట్టేస్తాను. అవసరమైతే పరలోకానికి పార్శిల్ చేస్తాను. దాని చేతుల గుండా ముష్టి అడుక్కో వాల్సిన గతి నాకేం పట్టింది! ఛీ.. ఛీ..." కోపంతో

## కవిత్వం రాయడమంటే...

నూనె రాసి తల దువ్వి
రెండు జడలు వేసి
పట్టులంగా తొడిగి
రంగు రిబ్బన్లు కట్టి
పౌడరద్ది బొట్టుపెట్టి
పాపను స్కూలుకు పంపడం
కవిత్వం!
మమకారం వాత్సల్యాల నొండి
గుండె తడి వాటికద్ది
లంచ్ బ్యాగ్‌లో పెట్టి
పాపను స్కూలుకు పంపడం
కవిత్వం!
కవిత్వం రాయడమంటే
పాపకోసం వేయికళ్ళతో
సాయంత్రం ఎదురు చూడ్డం
స్కూలు నుంచి వొచ్చిన పాపను
ఎత్తుకొని కన్న కడుపు తీపితో
ముద్దాడడం

-భూషి కృష్ణదాసు

ఊగిపోతూ మరో పెగ్గు పుచ్చుకున్నాడు జూనియర్ అసిస్టెంట్ సురేష్.

"ఆడదాన్ని ఎక్కడ వుంచాలో... అక్కడే ఉంచాలి. చట్టాలెన్ని వచ్చినా మనల్ని ఏమీ చేయలేవు..." పకపకా నవ్వుతూ అన్నాడు వరదరాజులు.

"ఏంటి బాబూ! సట్టం సేత్తే మాత్రం... నా నొప్పుకోను! కట్టపడేది నాను! డబ్బు నా చేతికే ఇవ్వాల! నా పెళ్ళానికిత్తే ఎట్టా కుదురుద్ది! చానా అన్నాయం!..." అంటూ నిషాలో మునిగిన అటెండర్ రంగడు గొంతు చించుకున్నాడు.

"అన్యాయం... అక్రమం... పియమ్ డౌన్.. డౌన్!" అంటూ ముక్తకంఠంతో బార్‌లోనే నిరసన తెలియ జేశారు.

దేశం మొత్తం మగవాళ్ళది ఇదే పరిస్థితి. బయటపడి అరిచేవాళ్లు కొందరైతే... మనసులోనే తిట్టుకునేవాళ్ళు ఎందరో!

మగవాళ్ళంతా కలిసి బంద్‌లు, నిరాహారదీక్షలు ప్రారంభించారు. శాంతి భద్రతలు కాపాడడం కోసం సైన్యం రంగంలోకి దిగింది. దేశమంతా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

❖ ❖ ❖

నేరచరిత్ర వున్నవాళ్ళంతా క్రియాశీల రాజకీయాల నుంచి నిష్క్రమించడంతో చాలామంది మగవాళ్ళు తప్పుకోవలసి వచ్చింది. పరిస్థితిని అంచనా వేసిన పార్టీలు మహిళలకు ఎక్కువ బాధ్యతలు అప్పగించాయి. కుట్రలకు, ఫిరాయింపులకు స్త్రీలు పాల్పడరనీ.. ఎక్కువ స్థానాలు వాళ్ళకే కేటాయించారు. తాజా ఎన్నికల్లో స్త్రీలే ఎక్కువ మంది గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు.

పార్లమెంటు సమావేశానికి ముందే అందరి మహిళా సభ్యులను విందు పార్టీకి ఆహ్వానించింది సువర్ణా చాచూన్.

ఎన్నో సంవత్సరాలు మహిళాభ్యున్నతికి కృషిచేసి, అందరి ప్రశంసలందుకున్న ఆమె తిరుగులేని నాయకురాలయ్యారు. స్త్రీల సమస్యల పట్ల పూర్తి అవగాహన వున్న ఆమె చేపట్టబోతున్న సంస్కరణలను విన్న మహిళలందరూ ఆనందంతో తమ అంగీకారాన్ని తెలిపారు. సమాజంలో అబలలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు చక్కని పరిష్కార మార్గాలను అందించాలని ఆమెతో మొరపెట్టుకున్నారు.

తనపై వారు పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుతానని వాగ్దానం చేస్తూ చేపట్టనున్న వివిధ సంస్కరణలను వివరించడానికి గొంతు సవరించుకుంది సువర్ణా చాచూన్.

"ప్రజల చేత ఎన్నుకోబడి పార్లమెంటుకు విచ్చేసిన మహిళా సభ్యులందరికీ నా మనఃపూర్వక నమస్కారాలు?

నేడు మన సమాజంలో స్త్రీలకున్నన్ని సమస్యలు మగవారికి లేవు. స్త్రీ సంపాదనా పరురాలైనా.. ఆమెకు ఆర్థిక స్వాతంత్ర్యం, స్వేచ్ఛ లేనే లేవు. సమాజంలో స్త్రీ సగర్వంగా నిలబడాలంటే ఆమెకు పూర్తి ఆర్థిక స్వావలంబన కావాలి. దానికి అనుగుణంగా మగవాడి సంపాదన నేరుగా స్త్రీకే చెందేటట్లు చట్టాన్ని సవరించ

## లేత మొగ్గలు

**సు**డిగాలి తాకిళ్ళకు
తల్లి వేరు కదలి
మొదలు మోడుబారిపోతుంటే
లేత మొగ్గలు రాలి
పాలరాతి పాదాల కింద నుగ్గైపోతున్నాయి
విరిగిన రెక్కలు వేలాడేసుకొని
విలవిలలాడే శాబకాల చూచి
తెల్లని మేఘాలు కొన్ని
నల్లని రంగు పులుముకొన్నాయి
భేషజం బిరడా బిగించుకొని
అంతర్భాగాలను అంటుకోనప్పుడు
మహిమను కనిపెట్టే మహర్షులంత
మంత్రదండాలు త్యజిస్తున్నారు
ఐదేళ్ళ తపస్సులో
అందిన వరాలను
అల్లంత కోపాన వదిలేస్తున్నారు
కనపడే దేవుళ్ళు కరుణిస్తే
ఆకాశయానం చేసి
అవతలి తీరాలు దాటేవేమో
కనుపాపల్లో కాంతులు నింపుకొని
పాలపుంతకు రెక్కలు చాచి
ధృవతారలై వెలిగేవేమో
కాని... కారణాల కారుచిచ్చులో
కూలిపోతున్నాయి.

-పూట్ల భద్రయ్య

బోతున్నాం. ఆర్థిక లావాదేవీలన్నీ స్త్రీల పేర్లు మీదే జరగాలి. కొనుగోలు వ్యవహారాలన్నీ స్త్రీల సమక్షంలోనే జరగాలి. ప్రతి భర్తా తన భార్యను తోడుగా తీసుకెళ్ళాలి. ఖర్చు విషయం ఆమెను సంప్రదించి, ఆమె చేతుల మీదుగా జరిగే విధంగా మార్పు తెస్తున్నాం. అలాగే ప్రతి గ్రామంలో మ్యారేజి బ్యూరో సెంటర్ని ఏర్పాటు చేస్తున్నాం. పెళ్ళి చేసుకోవాలన్న మగవారు తమ కుటుంబ వివరాల్ని, వ్యక్తిగత సమాచారాన్ని ఈ సెంటర్స్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకుని గుర్తింపు కార్డు పొందాల్సి వుంటుంది. ఆ కార్డు ఉన్నవాళ్ళతోనే ఆడపెళ్ళివారు సంప్రదింపులు జరపాల్సి వుంటుంది. మిగతా విషయాలు ప్రభుత్వం మాట్లాడి వివాహాల్ని జరిపిస్తుంది. దీనికి మీ అందరి సహకారం కావాలి..." అంటూ తన సుదీర్ఘోపన్యాసం పూర్తిచేసింది సువర్ణా చాచూన్.

అందరి హర్షధ్వానాలతో పార్టీ ముగిసింది.

❖ ❖ ❖

పూర్తి మెజారిటీతో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్న కుమారి సువర్ణా చాచూన్ దేశ ప్రధానిగా ప్రమాణం స్వీకారం చేసింది.

అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే మహిళా సమస్యలపై మార్పును తెస్తూ బిల్లు ప్రవేశపెట్టి, సభ ఆమోదం పొంది చట్టంగా అమలులోకి వచ్చింది.

దేశంలోని ప్రముఖ పత్రికలన్నీ ఈ వార్తను ప్రచురించి, సువర్ణా చాచూన్ చేపట్టిన సంస్కరణలను కొనియాడుతూ పతాక శీర్షికలు రాశాయి.

వెంటనే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆఫీసుల్లో జీతాలు భార్యల పేర చెందేటట్లు సవరణలు చేపట్టారు. నగదు మొత్తం చెక్కు రూపంలో కుటుంబంలోని స్త్రీకి అందేటట్లు రూల్స్ తయారు చేశారు. దాంతో బ్యాంకు ఖాతాలు, ఇతర ఆర్థిక లావాదేవీలు స్త్రీల పేరుతో చెలామణి అవడం మొదలైంది.

భార్యలను పోగొట్టుకున్న మగవారికి ప్రత్యేకమైన సెల్ ఏర్పాటుచేసి వారి పేమెంట్స్ కూడా ఆ సెల్ వారికే అప్పజెప్పారు.

పైపెచ్చు ప్రతినెలా భర్త ప్రవర్తన గురించి 'కాన్ఫిడెన్సియల్ రిపోర్టు'ను ఆఫీసుకు విధిగా పంపాలి. దాని ఆధారంగానే ప్రమోషన్స్, ఇంక్రిమెంట్స్ ఇస్తారు.

దేశంలో చేపట్టిన ఈ సంస్కరణల గురించి ప్రపంచ దేశాలు తెలుసుకున్నాయి. తమ చట్టాలను కూడా మార్చి ఈ పద్ధతినే అవలంబించాలని తీర్మానించాయి.

ఈ మార్పుల వల్ల స్త్రీల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ప్రతి ఇంటి దగ్గర ఒక నిఘా వ్యవస్థను శాటిలైట్ ద్వారా అనుసంధానం చేశారు. ప్రమాదాన్ని తెలియజేయటానికి స్త్రీలకు ప్రత్యేక రిమోట్స్ ఇచ్చారు.

నెలకు ఇరవై వేలు జీతం అందుకున్న వరద

## రణగొణ ధ్వనులు

మానవ సంబంధాలు
బహుదొడ్డ అనుభూతులు
సహన, శౌశీల్యతలు
శరీరపు ఛాయలే!
ఎదుటివారి 'తప్పిదం'
ఎదలో పొదుగుకొనే 'గొప్పతనం'
సృష్టికర్తే- సాదరాన
ప్రసాదించిన ఓ వినోద, విశిష్ట
'క్షమాగుణం'- మరో భూషణం!
నిదురలో- నిశ్శబ్దాన్ని ఛేదించే
నైపుణ్యులు- వేన'వేలు' ప్రతినిశిలో!
ఎర్రగురివిందకు- తన నల్లమచ్చ
ఎరుకలేనట్లు!
ఈ నిశ్శబ్ద ఛేదులకు
వారి శబ్ధభేది పయనం తెలియదు
ప్రక్కనున్న నాకు అది
పక్కలో బల్లెమైంది!
పద్మవ్యూహంలో చిక్కిన
చిన్నారి- అభిమన్యులా
పడకశీనులో- ఇరువురి మధ్య చిక్కి
చిక్కి శల్యమయ్యేను!
నిదురలేమి చేత- ఆ నిశిరాత్రి!
అనిమిషండి- అవధరించేను
వారి శబ్ధభేది- సౌకుమార్యం!
ధనుర్మా'స' సేవలో- శ్రీవైష్ణవదేవళంలో
మున్నిడి- పన్నిడి- సేవా కాలంలా
సంప్రాప్తింప చేసేరు- బహుసౌజన్యంతో!
శయనావస్థలో- సహచర నిద్రార్తులకు
మానవ సంబంధాలు- బహుదొడ్డ అనుభూతులు
మరుపురాని నిజాలు- ఆ రేయిలో ఖనిజాలై
కర్ణభేరి చేరిన- 'రణగొణ ధ్వనులు'

-శ్రీమాన్ శ్రీకాశ్యప

రాజులు ఇన్నాళ్ళూ ఇంట్లో ఐదువేలే ఇచ్చేవాడు. మిగతా డబ్బుతో కుషీగా పార్టీలు చేసుకుంటూ "రాజులకే రాజు.. ది గ్రేట్ వరదరాజు!" అని ప్రశంసల వర్షాన్ని పొందాడు. నేడు కొత్త చట్టం పుణ్యమా అని చేతిలో చిల్లిగవ్వ లేని బికారి అయ్యాడు.

ప్రభుత్వం చేపట్టిన ఈ మార్పు వరదరాజు లాంటి ఎంతోమందికి అశనిపాతమైంది.

కాళ్ళీడ్చుకుంటూ నేరుగా ఇంటిముఖం పట్టాడు వరదరాజులు.

ఆరోజే మొదటిసారిగా భర్త జీతాన్ని చెక్కు రూపంలో అందుకుంది దమయంతి.

తాగి రోజూ తూలుతూ ఇంటికొచ్చి గొడ్డును బాదినట్టు బాదిన భర్త వరదరాజుల వైపు కోపంగా, కసిగా చూసింది దమయంతి.

"అంటే... మీ జీతం ఇరవై వేలన్న మాట!..." అంది మాటలను విరుస్తూ. లోపలకెళ్ళి పెనం మీద బాగా అట్లకాడ కాల్చుకొచ్చింది. అది చూసిన సింహం లాంటి వరదరాజులు పిల్లైపోయాడు.

"సారీ! దమయంతి! ఏవో ఖర్చులు..." అంటూ నీళ్ళు నమిలాడు.

"ఇన్నాళ్ళూ డబ్బూ నీ చేతుల్లో ఉండేసరికి, మగవాడినన్న అహంకారంతో పేట్రేగిపోతూ నీ ఇష్టమొచ్చినట్లు నన్ను నీ కాలి కింద చెప్పులా వాడుకున్నావు. నానా చిత్రహింసలతో నరకం చూపించావ్. ఇంకా మీరు కొట్టిన దెబ్బల బాధ సలుపుతూనే వుంది" అట్లకాడతో తన పైకి వస్తోన్న భార్యకు నమస్కారం చేస్తూ బ్రతిమలాడుతున్నాడు. "క్షమించు దమయంతి..." అంటూ ప్రాధేయపడ్డాడు.

పళ్లు కొరుకుతూ దమయంతి.. "వెళ్ళండి! ఇకనుంచి బుద్ధిగా నడుచుకో లేదా మీ గురించి 'బాడ్'గా రిపోర్టు ఇవ్వాల్సి వుంటుంది. ఈ రిమోట్‌ను ఒక్కసారి నొక్కానా... మిమ్మల్ని కటకటాల వెనుకకు పంపిస్తా!" అని హెచ్చరించింది.

ఇలా ప్రతి భర్తా తన భార్య ఆదేశాల ప్రకారం నడుచుకుంటూ బుద్ధిగా మసలుకుంటున్నారు. స్త్రీల పట్ల హింసలు, అత్యాచారాలు కనుమరుగయ్యాయి. నడిబజార్లో స్త్రీ గర్వంగా తలెత్తుకు తిరుగుతోంది.

❖ ❖ ❖

వరదరాజు, దమయంతుల పిల్లలు పెరిగి పెద్ద వాళ్ళయ్యారు. తమ పెద్ద కూతురి పెళ్ళి చేయటానికి సమాచార కేంద్రానికి వెళ్ళి 'ఓకే' అయిన పెళ్ళి కొడుకుల లిస్ట్ చేసుకున్నారు. ఆ లిస్ట్‌లో బాగా నచ్చిన వివరాలున్న పెళ్ళికొడుకు వాళ్ళ ఇంటికి పెళ్ళి చూపులకు వస్తున్నట్లు సమాచారం అందజేశారు.

రూల్స్ మారడంతో మగపిల్లవాళ్ళందరూ ఆడపిల్ల వాళ్ళ నుంచి సమాచారం వచ్చే వరకు ఎక్కడా ఎటువంటి ప్రయత్నాలు చేయకూడదు. ఆడపెళ్ళివారు వెళ్ళి పెళ్ళిచూపులు చూసిన తర్వాత, వాళ్ళ ప్రవర్తన గురించి, అబ్బాయి నచ్చాడా... ఇత్యాది విషయాలను సమాచార కేంద్రానికి పంపాలి. అప్పుడు ప్రభుత్వం వారికి వివాహాన్ని తన ఖర్చుతోనే చేస్తుంది.

తన పెళ్ళి చేయడం కోసం పాతికేళ్ళ క్రితం తన తండ్రి చెప్పులు అరిగిపోయేటట్లు తిరిగి, మగపెళ్ళివారి గొంతెమ్మ కోర్కెలను తీర్చడం కోసం ఎన్ని అవస్థలు పడ్డారో దమయంతికి ఒక్కోసారి కళ్లముందు గతం మెదిలింది.

"అప్పటికీ, ఇప్పటికీ ఎంత తేడా?!"

"ఇదంతా దేశ ప్రధాని చలవే!" అనుకుంది మనసులో.

"జిందాబాద్! చాచూన్ జిందాబాద్!" అంటూ పలవరిస్తోన్న దమయంతిని కాలవతో తన్ని లేపాడు వరదరాజులు.

"ఏంటే! వొళ్ళెలా వుంది! అమ్మాయిని చూడ్డానికి మగపెళ్ళివారు వస్తున్నారు. ఏం గొంతెమ్మ కోర్కెలు కోరతారోనని నేను భయపడి చస్తుంటే.. 'జిందాబాద్' అంటూ కలవరిస్తున్నావ్, జాగ్రత్త. తాట తీస్తాను. ఈ వరదరాజులంటే అంత తేలికా!" అంటూ మరోసారి చేతితో వీపుమీద గుద్దాడు. భర్త గాండ్రింపులతో స్పృహలోకి వచ్చిన దమయంతి గజగజలాడింది. అతని క్రూర రాక్షస ప్రవర్తనకు.

'అయ్యో! నా మతి మండా! జరిగినదంతా కలా! నా వెర్రి సల్లగుండా...' అనుకుంది మనసులో బాధగా.

గృహహింస చట్టం గురించి మొన్న తన కూతురు తనకు వివరించిన విషయం మెరుపులా గుర్తొచ్చింది.

పెరట్లోని చెట్టుపై వాలిన చిలక రివ్వున రెక్కలు విప్పుకొని గగనంలోకి ఎగరటం ఆమె చూసింది. చిప్పిల్లిన ఆమె నేత్రాల్లో కోటి కిరణాలు ప్రసరించాయి.

ఊడిన జుట్టును ముడివేసుకుంది. ఆమెలోని అణువణువు నిద్ర లేచింది.

ఇప్పుడు ఆమె స్వేచ్ఛ కోసం పోరాటం చేయ బోతున్న సింగంలా వుంది.

ఏదో కొత్త వెలుగు ఆమె ముఖంలో కాంతులీనింది. ■